జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :299 పేజీలు 8 వెల : 5 ఆదివారం 29 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## అంటువ్యాధులు ప్రబలకుండా
# చర్యలు తీసుకోవాలి

**పాల్టీ వ్యర్థాల నియంత్రణకు ప్రత్యేక విధానం రూపొందించాలి**

**కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులివ్వలేదన్న పరిస్థితి తీసుకురావొద్దు**

**పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం**

అమరావతి: 'వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి. దోమల నియంత్రణపై దృష్టిపెట్టాలి. మురుగు కాలువలు పొంగి పొర్లకుండా చూడాలి. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి. పౌల్ట్రీవ్యర్థాల నియంత్రణకు ప్రత్యేక పాలసీ తీసుకొచ్చి అవసరమైతే సర్క్యులర్ ఎకానమీకి అనుసంధానించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగు పరిచేందుకు, స్వచ్ఛ కార్యక్రమాలకు ఉద్దేశించిన రూ. 8,800 కోట్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో శనివారం సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. 'పురపాలకశాఖ పరిధిలో కేంద్ర ప్రాజెక్టులు ఏమున్నాయో చూసుకుని వాటికి మరిన్ని నిధులు ఎలా తేవాలన్న అంశంపై దృష్టిపెట్టాలి. బిల్లులు పెండింగ్‌లో ఉన్నా.. యూసీల విషయంలో సమస్యలు తలెత్తినా ఆర్థికశాఖతో సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలి. గత ప్రభుత్వం వివిధ పథకాలకు రాష్ట్రవాటా నిధులివ్వకపోవడంతో రాష్ట్రానికి చాలా నిధులు రాలేదు. ఇప్పుడు ఏఐఐబీ నుంచి వచ్చిన రూ. 5,800 కోట్లు, స్వచ్ఛభారత్ కింద వచ్చిన రూ. 3వేల కోట్ల పనులు త్వరితగతిన చేపట్టాలి. అమృత్, అమృత్ 2.0, యూఐడీఎఫ్ ప్రాజెక్టుల్లోనూ జాప్యం లేకుండా చూడాలి' అని అధికారులను సీఎం ఆదేశించారు. పురపాలక సంఘాల్లో ఎంత ఖర్చు చేస్తున్నామో ప్రజలకు వివరించాలి: 'ప్రజలకు సేవలు అందించడం తోపాటు పురపాలక సంఘాల్లో ఎంతమేర ఖర్చు పెడుతున్నామనే విషయాన్నీ ప్రజలకు వివరించాలి. పట్టణ స్వయం సహాయ సంఘాల ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చూడాలి. ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంల ద్వారా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలి. పురపాలకశాఖ పరిధిలోని పొరుగు సేవల కార్మికుల సమస్యలు పరిష్కరించండి. గత ప్రభుత్వం పొరుగుసేవల విధానాన్ని అస్తవ్యస్తం చేసింది. పట్టణ గృహనిర్మాణ లబ్ధిదారులనూ ఇబ్బందిపెట్టారు. ఇలాంటి సమస్యలపై త్వరలో సమావేశం ఏర్పాటుచేస్తాం' అని చంద్రబాబు అన్నారు. వంద శాతం ఇళ్లకు రక్షిత నీరు: మంత్రి నారాయణనగరాలు, పట్టణాల్లో వంద శాతం ఇళ్లకు రక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు.



# సీసీ కెమెరాల ఏర్పాటుతో
## నేరాల సంఖ్య తగ్గింది: హోం మంత్రి అనిత

విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని హోంమంత్రి అన్నారు. సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉందని ప్రశంసించారు. మోడల్ పోలీస్ స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని.. సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా 28 సురక్ష డివైస్ కిట్‌లను అధికారులకు మంత్రి అందజేశారు. ప్రతి గ్రామం, ప్రతి వీధి సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలనేది సురక్షా 360 లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు తెలిపారు.విజయవాడలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు.

## పూరి రథయాత్రలో
# తొక్కిసలాట

**వందలాది మందికి**

**తీవ్ర గాయాలు**

**వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స**

2లో..



**వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది.**

# పివి గురించి ఎంత చెప్పకున్నా తక్కువే

**సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే: కేటీఆర్**



హైదరాబాద్: మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు.



2లో..

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

**అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం**

**ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**

## కంచ గచ్చిబౌలిలో
# ఐటీ టవర్లు నిర్మిస్తాం

**అభివృద్ధిని విపక్షాలు అడ్డుకుంటున్నాయి**

**కాంగ్రెస్ వల్లే హైదరాబాద్‌కు ప్రపంచ ఖ్యాతి**

**పీజేఆర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్: ప్రతిపక్షాలు అవాస్తవాలను ప్రచారం చేస్తూ హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయంటూ సీఎం రేవంత్‌రెడ్డి భారాస, భాజపాలపై విమర్శలు గుప్పించారు. గతంలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడితే, తమ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి కాపాడిందన్నారు. విదేశాల్లో తిరిగి, పెట్టుబడుల కోసం కంపెనీలను ఒప్పించి, కంచ గచ్చిబౌలిలో ఐటీ టవర్ల నిర్మాణం మొదలుపెడితే.. ఆ పనులనూ ప్రతిపక్షాలు అడ్డుకున్నాయన్నారు. వీటన్నింటినీ ఎదుర్కొని ఐటీ టవర్ల నిర్మాణంతో 2 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. గచ్చిబౌలి కూడలిలో దివంగత పి.జనార్దన్‌రెడ్డి ఫ్లైఓవర్‌ను శనివారం సీఎం ప్రారంభించారు. అనంతరం.. అక్కడ ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. "హైటెక్‌సిటీకి అప్పటి సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి శంకుస్థాపన చేసినప్పుడు పీజేఆర్ మంత్రిగా ఉన్నారు. రాజీవ్‌గాంధీ టెక్‌పార్కును మహారాష్ట్రకు తరలించేందుకు కొందరు చేసిన ప్రయత్నాలను పీజేఆర్ అడ్డుకున్నారు. పేదల అభ్యున్నతి కోసం శ్రమించిన ఆయనను ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాలన్న ఉద్దేశంతో ఈ వంతెనకు పీజేఆర్ పేరు పెట్టాం. హైటెక్‌సిటీకి కాంగ్రెస్ పునాది వేస్తే.. తర్వాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైబరాబాద్ పేరుతో నగరాన్ని అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లారు.

**నాగార్జున కూడా అభినందించారు..**

చెరువులు, నాలాలను సంరక్షించేందుకు హైడ్రాను ఏర్పాటు చేశాం. తమ్మిడికుంటలోని సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్ కూల్చివేతతో ఆక్రమణల తొలగింపు మొదలైంది. ఇటీవల నాగార్జున నన్ను కలిశారు. ఆయన భూమిని చెరువు సంరక్షణ కోసం ఇచ్చారు. హైడ్రా చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. అంబర్‌పేటలోని ఐదెకరాల బతుకమ్మకుంటను భారాస నేతల ఆక్రమణ నుంచి విడిపించి, చెరువును పునరుద్ధరించాం. మరిన్ని చెరువులకు కూడా జీవం పోశాం.

**అమిత్‌షాను కలుస్తాం**

అభివృద్ధి పనుల కోసం ఇప్పటికి 35 సార్లు దిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలను కలిశాను. ప్రాంతీయ వలయ రహదారి (ఆర్‌ఆర్‌ఆర్), మెట్రో రైలుకు, మూసీ నది అభివృద్ధికి నిధులివ్వాలని కోరినా.. కేంద్రం స్పందించట్లేదు. రాష్ట్రానికి వస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఆదివారం కలుసుకుంటాం. ఆయన దృష్టికి ఇవన్నీ తీసుకెళ్తాం.. నిధులు సాధించే వరకు వదిలిపెట్టం.

**100 రోజుల్లో ప్రణాళిక**

దిల్లీ నగరం కాలుష్యం కారణంగా నివాసయోగ్యత కోల్పోతోంది. ట్రాఫిక్ సమస్యతో బెంగళూరు, ముంబయి నగరాలూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. హైదరాబాద్‌లో ఆ పరిస్థితి రావొద్దు. కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. రోడ్ల విస్తరణ, పై వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణమే లక్ష్యంగా హెచ్-సిటీ ప్రాజెక్టు రూపొందించాం. కాలుష్యానికి కారణమవుతున్న మూడు వేల ఆర్టీసీ బస్సులను జిల్లాలకు ఇవ్వాలని, నగరంలో 100 శాతం విద్యుత్తు బస్సులు నడపాలని ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదేశించాం. ఆటో కార్మికులు సీఎన్‌జీ, బ్యాటరీ ఆటోలను కొనుక్కోవాలి. క్యాబ్‌లు నడిపే సంస్థలు, వ్యక్తులు కూడా విద్యుత్తు కార్లు వినియోగించడంపై దృష్టి పెట్టాలి.

100 రోజుల్లో నగరానికి బృహత్తర అభివృద్ధి ప్రణాళిక అందుబాటులోకి వస్తుంది. విమానాశ్రయం అవతల ఉన్న 30 వేల ఎకరాల్లో భారత భావి నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం.

అక్కడే క్రీడల విశ్వవిద్యాలయం, ఏఐ ఆధారిత పరిశ్రమలు, ఐటీ కంపెనీలతో.. కాలుష్యరహిత నగరం రూపుదిద్దుకుంటుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మేయర్ విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీశ్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీశ్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట



ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డి పైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీశ్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమిషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# శ్రీశైల దేవస్థానంలో తోలుబొమ్మలాట

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా వై.వి. నరసింహారావు, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారిచే రామాయణం సుందరకాండ పై తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ తోలుబొమ్మలాట కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో కథకులుగా వి. నరసింహారావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని రమణరావు, కొండమ్మ, రమణమ్మ, నాగేశ్వరరావు తదితరులు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. కాగా స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

## స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఢిల్లీ కమిషనర్

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని శనివారం రోజు ప్రభాత కుమార్ ఐఏఎస్, కమీషనర్, హార్టికల్చర్ కమీషనర్, %ణాూడఖీఔ% మరియు మిషన్ డైరెక్టర్ (%చీడీసవీ%) ఢిల్లీ వారు దర్శించుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. వీరు కుటుంబ సమేతంగా స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థానం అధికారులు అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో స్వామి అమ్మవారి జ్ఞాపిక లడ్డు ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేయడం జరిగింది.

# వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు ఇచ్చినట్టు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉండాలి. సంబంధిత విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమవుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ - లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. జూలై 18-జూలై 19 వరకూ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ద్వారా వివరాలు సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెల జీతం రూ.68,900-రూ.2,05,500 మధ్య ఉంటుంది. నోటిఫికేషన్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?




హైదరాబాద్:అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసిందన్నారు. పేరు మార్చాలని ఉద్దేశం ఉంటే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందన్నారు. 'ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు' అని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే తాము కొనసాగించడం జరిగిందన్నారు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తుకు వస్తారని.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారని.. మరి అది కట్టింది ఎవరని ప్రశ్నించారు. తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని విమర్శించారు.

# పూరి రథయాత్రలో తొక్కిసలాట

**వందలాది మందికి తీవ్ర గాయాలు**

**వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స**



భువనేశ్వర్: ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. ÷-షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శనివారం రోజు 28.06.2025 దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,00,116/-లను జి. ఎస్. సందీప్, ఏలూరు వారు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు యం. రవికుమార్‌కు అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు 28.06.2025 తాతా సందీప్ శర్మ, రాజమహేంద్రవరం వారిచే దక్షిణామూర్తి వైభవం పై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతోందిఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శనివారం రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# స్వేచ్ఛ బలవన్మరణంపై పోలీసుల దర్యాప్తు

**పూర్ణచందర్ రావు కారణమని తండ్రి ఫిర్యాదు**



హైదరాబాద్: తన కూతురు స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్యకు పూర్ణచందర్ రావు అనే వ్యక్తి కారణమని ఆమె తండ్రి తెలిపారు. భర్తతో విడిపోయాక పూర్ణచందర్ రావుతో స్వేచ్ఛ ఉంటున్నారన్నారు. స్వేచ్ఛ, పూర్ణచంద్రరావు మధ్య కొన్నాళ్లుగా విబేధాలు ఉన్నాయని, స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని పూర్ణచంద్రరావు మాట ఇచ్చి ఆమెతో సహజీవనం చేశాడని పేర్కొన్నారు. పెళ్లి చేసుకోవాలని స్వేచ్ఛ ఒత్తిడి చేయడంతో కాలయాపన చేస్తూ అతడు వచ్చాడని, ఈ విషయంలోనే తన కూతురు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. తన కూతురు ఆత్మహత్యకు కారణమైన పూర్ణచంద్రరావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్ణచంద్రర్ రావు ఓ న్యూస్ చానల్ పని చేసేవాడని తండ్రి తెలిపారు. గతంలో పూర్ణచందర్ రావుతో విభేదాలు రావడంతో విడిపోతామని పలుమార్లు తన కూతురు చెప్పిందని వాపోయాడు. చిక్కడ పల్లిలో జవహర్ నగర్ లో ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జవహర్ నగర్ లో తాను నివసిస్తున్న ఇంటిలోనే శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్వేచ్ఛ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు శంకర్, శ్రీదేవిలతో కలిసి కొన్నిరోజుల క్రితం వరకు రాంనగర్ లోని ఒక ఇంట్లో ఉన్న స్వేచ్ఛ ఇటీవలే జవహర్ నగర్ లోని ఇంటికి మారింది. చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ఘటనా స్థలాన్ని సందర్శించి స్వేచ్ఛ ఆత్మహత్యకు దారితీసిన కారణాలను అన్వేషిస్తున్నారు. ఐదేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకున్న ఆమె.. కూతురు, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని సమాచారం. అతనితో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయగా.. తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో పనిచేస్తున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు.

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

నిజామాబాద్: పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు.

# తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

హైదరాబాద్:తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం




పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

# ప్రజాధనాన్ని దోచుకున్న వారు చరిత్రలో "కొట్టు"కుపోయారు

బద్వేలు ఉదయం ప్రతినిధి



ప్రజాధనాన్ని దోచుకుని దుర్వినియోగం చేసిన నాయకులు చరిత్రలో "కొట్టు"కు ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు.
బద్వేల్ లో ఆయన మాట్లాడుతూ
పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధులను కేటాయిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని అటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రం ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ సాయపడాలని అటువంటి వారి పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. చెత్త నుండి సంపద సేకరించే విధంగా సచివాలయ ఉద్యోగస్తులు ఆలోచన విధానాలు ఉండాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతిరోజు సేకరించి చెత్త నుండి ప్లాస్టిక్ను వేరుచేసి 40 రోజులు పాటు మట్టిలో విలువ చేస్తే రైతులకు ఉపయోగకరమైన కంపోస్ట్ సంపద ను అందించగలుగుతామని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దత్తత గ్రామాల దిశగా అధికారులు ప్రజలను ప్రేరేపించాలని తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చే సమయానికి సంవత్సర క్రితం గ్రామాల అనుసంధానం లేకుండా దుర్భర స్థితిలో ఉన్న రోడ్లకు రోడ్ల అభివృద్ధికి కొన్ని కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు డ్రైనేజ్ అభివృద్ధి వంటి పనులను కేంద్రం రాష్ట్ర నిధులతో ప్రణాళిక బద్ధంగా ముగిస్తామని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

# కడప నగర ఎన్నికలపై కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవ్వాలి

**ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది..**

**భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పి.వి. నరసింహారావు 104 వ జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**ఎన్.డి. విజయజ్యోతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు**

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప నగరంలోని 50 వార్డులపై కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి పిలుపునిచ్చారు. శనివారం ఆమె కడపలోని ఇందిరాభవన్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న కడప నగర వార్డు సభ్యుల పదవీ కాలం 13-03-2026తో ముగియనున్నట్లు తెలిపారు. ఇంకా సుమారు తొమ్మిది నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది కనుక కాంగ్రెస్ పార్టీ నేతలంతా ఇప్పటి నుండే నగర ఎన్నికలపై దృష్టి పెట్టాలని సూచించారు. వార్డుల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, పార్టీ బలాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ విజయాన్ని సాధించి కడప మేయర్ స్థానం కాంగ్రెస్ పార్టీకి దక్కేలా అన్ని శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది.. ఆర్.ఎస్.ఎస్. ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబోలె గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సామ్యవాదం(సోషలిస్ట్), లౌకిక వాదం (సెక్యులరిజం) అనే పదాలను తొలగించాలని కోరారు. బిజెపికి రాజ్యాంగం అవసరం లేదని మనుస్మృతి కావాలని విజయజ్యోతి మండిపడ్డారు. సంవిధానం వీరికి అసహనంగా ఉంటుంది, ఎందుకంటే అది సమానత్వం, లౌకికత్వం, న్యాయం గురించి మాట్లాడుతుంది. ఆర్ఎస్ఎస్-బీజేపీకి అవసరం ఉన్నది భారతీయ రాజ్యాంగం కాదు, మనుస్మృతి. వీరు బహుజనులు మరియు పేదల హక్కులను హరించి, వారిని మళ్లీ గులాములుగా మార్చాలనుకుంటున్నారు. సంవిధానం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి తీసుకోవడం వీరి అసలైన అజెండా. ఆర్ఎస్ఎస్ కలలు నిజం కావు %-% మేము వారిని ఎప్పటికీ విజయవంతం కాకుండా అడ్డుకుంటాం. ప్రతి దేశభక్తుడు చివరి శ్వాస వరకు రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడతాడు. భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త పి.వి. నరసింహారావుభారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త స్వర్గీయ పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి హాజరై, పి.వి.గారి చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-%1991 నుండి1997 వరకు 6 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీకి సేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున 20 సంవత్సరాలు శాసన సభ్యునిగా ,రాష్ట్ర మంత్రిగా,ముఖ్య మంత్రిగా సేవలందించారు. దక్షిణ భారతదేశం నుండి తొలి భారత ప్రధాని పీవీ. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న ఆర్థిక సంస్కరణలు దేశాభివృద్ధికి మలుపు తిప్పినవని, దేశ భద్రత, విదేశాంగ విధానాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. పార్టీలో పలు స్థాయిలలో పనిచేసిన నాయకులకు పి.వి.గారి జీవితం ప్రేరణగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నీలం, రఫీ ఖాన్ స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి, సుశీల్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మామిళ్ళ బాబు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు, ముబారక్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు, శీలం గంగయ్య, సద్దాం, సిద్దిక్, సయ్యద్ షామీర్ హుస్సేన్, యూసుఫ్, హమీద్, కరిముల్లా ఫజులుల్లా, పాలెం హరిప్రసాద్, పాలగిరి శివ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమ ముందస్తు కార్యాచరణ



**జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు**

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామపంచాయతీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా గుర్తించిన వివిధ ప్రాంతాల్లో ఫిట్టింగ్, ప్లాంటింగ్ చేయాలన్నారు. ప్లాంటింగ్ చేయగానే టీజీఎఫ్ఎంఎస్ సైట్ లో అప్లోడ్ చెయ్యాలి. సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు సకాలంలో ఫర్టిలైజర్, నీటిని అందిస్తే మొక్కలు ఏపుగా పెరిగే ఆస్కారం ఉందని, పెట్టిన ప్రతి మొక్క బ్రతకాలని, అధికారులు తరచూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వేప, రావి, మర్రి, చింత, నేరేడు లాంటి మొక్కలు ఎక్కువ శాతం పెట్టాలని ప్రతి మండలం లో విఐపి ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాలలో ఆయా మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం చెయ్యాలని తెలిపారు. ఉద్యానవన శాఖలో 1335 ఎకరాల టార్గెట్ కి గాను ఇప్పటి వరకు 428 రైతులు 748 ఎకరాల్లో పలు రకాల తోటల పెంపకం కి ఐడెంటిఫై చేసినట్లు మిగతా టార్గెట్ సైతం ఆగస్టు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈత, మునగ తోటకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మామిడి, జామ, సీతాఫలం, నారింజ, కొబ్బరి తోటలు పెట్టాలని ఇదివరకు తోటల పెంపక రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కూలీల శాతం పెంచాలని, నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు ఇంజనీరింగ్ అధికారులు తరచు పర్యవేక్షణ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అయినా పనులకు ఎస్టిమేట్ జనరేట్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామపంచాయతీ శాఖ లో ముఖ్యంగా పన్ను వసూలు, మిషన్ భగీరథ తాగునీటి పైన దృష్టికేంద్రీకరించాలని తెలిపారు. పన్ను వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారూ. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులు సకాలంలో తప్పనిసరిగా శుభ్రం చేయాలని ఎల్లప్పుడూ నీటి శాంపిల్స్ ని ల్యాబ్ కు పంపించాలని, నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త, డ్రైనేజీలు పొంగడం లాంటిది ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు తెలిపారు. గ్రామపంచాయతీ ఎలక్షన్ లకు ముందస్తు ప్రిపరేషన్ లో ఉండాలన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ- 2025 గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, పంచాయతీ రాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలకు ఎల్లవేళలా వైకాపా అండ

రాయచోటి ,జూన్ 28: (ఉదయం ప్రతినిధి)



కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బెయిల్ పై విడుదల అయిన లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని లక్కిరెడ్డిపల్లె లోని ఆయన నివాసంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఏ కష్ట నష్టాలలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా తోడుంటుందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారమే లక్ష్యంగా ,ఒక కుటుంభంలాగా ఒకరికొకరం తోడుగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. టపాసులు సంఘటన కేసులో లక్కిరెడ్డిపల్లి లో అక్రమంగా నమొదయిన 19 మంది వైఎస్ఆర్ సిపి నేతలకు శుక్రవారం విజయవాడ హైకోర్టు తో పాటు లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేసులో రిమాండ్ లో వున్న అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు, లక్కిరెడ్డిపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి గారితో పాటు మరో వ్యక్తి మండ్ల సుబ్బరాయుడు కి లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వీరితోపాటు కేసులో ఉన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి గారి తో పాటు 15 మందికి శుక్రవారం విజయవాడ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అక్రమ కేసుల్లో భాగంగా ప్రభుత్వం అడ్డగోలుగా పోలీసులను వాడుకుని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నీ అరెస్ట్ చేయడం తో కోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో ప్రజాక్షేత్రంలో న్యాయమే గెలిచిందని పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని, తప్పుడు కేసులు పెట్టీ భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం వారి చేతగానితనంగా అభివర్ణించారు. ప్రజలు కు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో దృష్టి సారించాలని యిలా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని పలువురు వైఎస్ఆర్సీపీ నేతలు పేర్కొంటున్నారు. సుదర్శన్ రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

# కర్నూల్ పట్టణంలోని జడ్పీ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు అధికారులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డలో శిల్పా వెంచర్ పేరుతో కేసీ కెనాల్ ను ఆక్రమించుకొని కేసీ కెనాల్ పై శిల్పా వెంచర్ వేసి 7 వేల ఎకరాలకు రైతులకు నీరు వెళ్లకుండా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోని కేసులు పెట్టాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...శిల్ప వెంచర్ ఆళ్లగడ్డలోనే కాదు నంద్యాలలో కడపలో కూడ కేసీ కెనాల్ ను ఆక్రమించుకొని రైతులకు నీరు వెళ్లకుండా ఆక్రమించుకొని వెంచర్లు వేయడం జరిగింది వీటన్నిటి పైన తగు చర్యలు తీసుకోవాలని నేను అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది హైకోర్టు నుంచి కూడ ఆర్డర్స్ తీసుకొని రావడం జరిగింది అని కచ్చితంగా నేను అసెంబ్లీ వెళ్లే లోపు వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే 200 మంది రైతులు అలాగే శిల్పా వెంచర్ లో ఇళ్ళు తీసుకొని మోసపోయిన బాధిత కుటుంబాలను తీసుకొని ధర్నాకు దిగాల్సి వస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడారు...అలాగే ఆళ్లగడ్డ రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలాగా చూడాలని. ఎక్కువగా పంటలు వేసేది ఆళ్లగడ్డ రైతులే అని వారెవరు నష్టపోకూడదని ప్రతి ఒక్క రైతుకు నీరు అందేలాగా చూడాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు అధికారులకు తెలియజేశారు...ఆళ్లగడ్డ హైవేలో యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నందువలన ఇటీవల కాలంలోనే వందల యాక్సిడెంట్లు జరగడం అయ్యింది చాలామంది చనిపోయి కుటుంబాలు రోడ్డు పాలు కావడం జరిగింది కనుక ఆళ్లగడ్డలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం ఆళ్లగడ్డలో 30 పడకల హాస్పిటల్ నుంచి 50 పడకల హాస్పిటల్ కి మార్చడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు... రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఏ పంటను అయితే తీసుకుంటున్నారు ఆ పంట వేయాలని వారికి గిట్టుబాటు ధర వచ్చేలాగా చూడాలని రైతులకు సంబంధం అధికారులు తెలియజేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు..

# అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న అక్షర శ్రీ కాలేజ్ గుర్తింపును రద్దు చేయాలి




**బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి.రమేష్,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్**

**కర్నూలు జిల్లా ఉదయం న్యూస్**:-అక్షర శ్రీ కళాశాల యాజమాన్యం పుస్తకాల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ,తక్షణమే కళాశాల గుర్తింపు రద్దు చేయాలని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి. రమేష్,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక ఆదోని పట్టణంలోని సబ్ కలెక్టర్ గారి కార్యాలయంలో పరిపాలన అధికారిణి వసుంధర గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి.రమేష్,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని అక్షర శ్రీ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటీ జేఈఈ మెయిన్స్ నీట్ పుస్తకాల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కళాశాల యాజమాన్యం అనుమతులు లేకపోయినా తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అక్షరాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన అక్షర శ్రీ కళాశాల యాజమాన్యం తమ ఇష్టానుసారంగా రకరకాల పేర్లతో ఫీజులు దోపిడీ చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కళాశాలలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్న వాటిని సీజ్ చేయాలని ,కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకునేంతవరకు దశల వారి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు శివలోకేశ్,మహేష్,బి.డి.ఎస్.ఎఫ్ నాయకులు సాయి, యోహాను,విజయ్,చంద్ర, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సహకార రుణాలు చెల్లించాలి



రాయచోటి, జూన్ 28: (ఉదయం ప్రతినిధి)

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని కడప డిసిసి బ్యాంక్ డిప్యూటీ రిజిస్టర్, ప్రత్యేక విధుల అధికారి బి. గుర్రప్ప కోరారు. శనివారం సంబేపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో గుర్రపు ఆధ్వర్యంలో సహకార సంఘం అధికారులు ,సిబ్బంది మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల అభ్యున్నతికి మార్గదర్శకాలుగా నిలవాలని సూచించారు .సహకార సంఘాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత సంఘాల అధికారులు, సభ్యులదేనని తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి సంఘ సభ్యులు, రైతులు, అధికారులు కృషి చేయాలని కోరారు. సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచే బ్యాంకులని వివరించారు. రైతులు కూడా తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని సూచించారు. వాయిదాలు మీరిన బకాయిల పై సెక్షన్ 71 సదస్సు నిర్వహించి 22 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి. చంద్రశేఖర్, మేనేజర్ ఆంజనేయులు సంబేపల్లి సహకార సంఘం సీఈవో సాబ్ జాన్, సూపర్ వైజర్ ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సహకార సిబ్బంది సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సంబేపల్లి సహకార సంఘంలో మొక్కలు నాటుతున్న అధికారులు



# బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన రెండు కుటుంబాల్లోని పిల్లలు లేని వారు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు.
కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయం లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

# శ్రీ గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి విద్యావంతులుకండి.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిరివెళ్లమండల పరిధిలోని యర గుంట్ల గ్రామంలో శ్రీ గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి మంచి విద్యావంతులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఇంద్రావతి అన్నారు. మండల పరిధిలోని ఎస్. జి. టి .ఆర్. ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ కళాశాల లో అన్ని నూతన వసతులు కల్పించడం జరిగింది అని, కళాశాలలో ఐదు రకాల కోర్సులు ఉన్నాయని తెలియజేశారు, విద్యార్థుల నాణ్యమైన బోధనకై మా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోచేరండి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన బోధన అందించే లెక్చరర్ లు ఉన్నార అన్నారు.
1 బీఎస్సీ హానర్సలో కంప్యూట ర్ సైన్స్ మ్యాథమెటిక్స్ 2. బీకాం హనర్స్ లో కంప్యూటర్ అప్లికేషన్స్, కామర్స్, 3 బిఎస్సి హానర్స్ లో కెమిస్ట్రీ బాటని 4. బీఎస్సీ హనర్స్ లో జువాలజీ బాటని, 5 బి ఏ హానర్స్ లో హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులు ఉన్నాయన్నా రు. ఈ సంవత్సరం అడ్మిషన్లు ఆన్లైన్లో చేయబడునని తెలిపా రు. కళాశాలలో విద్యార్థులు త్వరగా చేరాలన్నారు. క్రమ శిక్షణకు నాణ్యమైన విద్యకు సత్ ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వబడును. మంచి వాతా



వరణంలో కళాశాలలో తరగ తుల నిర్వహణ లో నిర్వహిం చడం జరుగుతుందన్నారు. పీహెచ్డీ, నెట్ మరియు సెలెట్ వంటి విద్యార్హత లు గల అను భ వజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రయోగ శాలల అన్ని సౌక ర్యాలు ఉన్నా యన్నారు. రకరకాలైన పుస్త కాలతో కూడిన గ్రంధాలయం ఉంద న్నారు. వివిధ రకాలైన క్రీడల లో మంచి శిక్షణ ఇస్తున్నా మన్నారు. విద్యార్థినీ విద్యార్థు లకు ప్రత్యేక టాయిలెట్ సౌక ర్యం ఉందన్నారు. కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ సౌకర్యం ఉంద న్నారు. స్కిల్ హబ్ ఎంటర్ ప్రిపరేషన్ షిప్ డెవలప్మెంట్ సెల్ ద్వారా నైపుణ్యం పెంపొందించి సర్టిఫికెట్ కోర్సు ల నిర్వహణ ద్వారా విద్యార్థు లకు ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామన్నారు. పీజీ ఎంట్రన్స్ ఎక్జామినేషన్స్ కొరకు ఉచిత శిక్షణ , ఎన్ఎస్-ఎస్ మరియు ఎన్ సిసి యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. ఆన్లైన్ అడ్మి షన్ల కొరకు సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ శివప్రసాద్ 9885140595 కు, సీనియర్ అసిస్టెంట్స్ గురు రమేష్ 8187879784 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని శ్రీ గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి తెలిపారు.

## కంటితుడుపుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల పర్యటన


**ఉదయం న్యూస్ వనపర్తి**



జూరాలలో ఐరన్ రోప్ లు తెగడం సాధారణం అయితే అసలు జూరాల పర్యటనకు ఎందుకు వచ్చారు ?ఆ సమస్యతో ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బందులు లేకుంటే ఆఘమేఘాల మీద మంత్రి పర్యటన ఎందుకు ?మరి వచ్చిన మంత్రి స్పిల్ వే, క్రస్ట్ గేట్లు, ఐరన్ రోప్ లు తెగిన వాటిపై ఎందుకు పరిశీలన చేయలేదు తెలంగాణ ప్రాజెక్టుల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.. కేవలం మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పాలనలో ధ్వంసమైన తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ గారు నిలబెట్టారు కేవలం ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి సమూలంగా నాశనం చేస్తున్నారుకాంగ్రెస్ కుట్రలకు ప్రజలు సమాధానం చెప్పడం ఖాయం జూరాల ప్రాజెక్టులో ఐరన్ రోప్ లు తెగిన విషయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొక్కుబడి పర్యటనపై ఒక ప్రకటనలో విమర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

## కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్ర పర్యటన షెడ్యూల్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేడు తెలంగాణ రాష్ట్ర పర్యటనకు రానున్నారు మధ్యాహ్నం ఒంటిగంటకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమాన స్రెహానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో బయలుదేరి 1: 45 గంటలకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం కేంద్ర హెూంశాఖ మంత్రి. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే అధికారులతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి. శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2:45 గంటలకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నా రు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.

## జూబ్లీహిల్స్...

**ఉదయం న్యూస్ వనపర్తి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుములరేవంత్ రెడ్డి ఆయన నివాసంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 104 జయంతి సందర్భంగా (నేడే శనివారం) చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి. పుష్పాంజలి ఘటించారు. బహుభాష కోవిందుడు. రచయిత ఆర్థిక సంస్కరణాల పితామహుడిగా పీవీ నరసింహారావు. దేశానికి అందించిన అమూల్యమైన సేవలను భారత వనిని ప్రగతి పదంలో నడిపించడంలో ఆయన పాత్రను ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. చిత్రంలో ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేముల నరేందర్ రెడ్డి. శాసన సభ్యులు మందుల సామెల్. శాసన సభ్యులు మట్ట రాగమాయి. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి. తదితరులు ఉన్నరు...

## జాతి నిర్మాణంలో శిఖరస మానుడు..!!

**పివీ నరసింహారావు జయంతి**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**



ఆర్థిక, రాజకీయ, దౌత్య, సామాజిక, బహుభాషా విద్యావేత్త దార్శనికుడు, కార్యదక్షుడు, రాజనీతిజ్ఞుడు, తత్వశాస్త్రజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అపర చాణక్యుడు ఆర్థిక సంస్కరణల రూపకర్తగా స్వపక్షం నుంచి, ప్రతిపక్షాల నుంచి, ఖండాంతర ఆర్థిక నిపుణుల నుంచి మన్ననలనందుకున్న వ్యక్తి మాజీ ప్రధానమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ.ఆయన విద్యా సామర్థ్యం, పరిపక్వతయుత సేవలకు గుర్తింపుగా, గత సంవత్సరం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న, ప్రదానం చేసింది కేంద్ర ప్రభుత్వం.ఎన్నికల్లో పోటీ చేయనని, లోక్‌సభ టిక్కెట్టు కూడా వద్దని, మూటా ముల్లె సర్దుకుని సొంత రాష్ట్రానికి పయనమయిన వ్యక్తి. అప్పట్లో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, తప్పనిసరి పరిస్థితుల్లో క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. అనూహ్య రీతిలో ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించి, 1991 నుంచి 1996 దాకా అయిదేళ్లూ కాంగ్రెస్ పార్టీని అధికారంలో నిలపడం భారత రాజకీయాలలో కీలక మలుపు. నెహ్రూ-గాంధీ కుటుంబేతరుడుగా, తొలి దాక్షిణాత్యుడిగా, తెలుగువాడిగా, ప్రధాని పీఠాన్ని అందుకుని, ఆ పదవిలో అయిదేళ్లు కొనసాగటం భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. అప్పటికి 70 సంవత్సరాల వయసున్న పీవీ తన రాజకీయ ప్రస్థానంలో హిమాలయాలంత ఎత్తెదిగారు. ఢిల్లీ పీఠాన్ని అధిష్ఠించిన తెలంగాణ బిడ్డ. పీవీ..స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వామీ రామానందతీర్థ శిష్యుడిగా నిజాం వ్యతిరేక పోరాటంలో కూడా అగ్రభాగాన ఉన్నారు. 1971 సెప్టెంబర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టిన పీవీ అహర్నిశలూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేశారు. అభివృద్ధికర, ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చారు. 1972 సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల ఎంపికలో యువకులకు, బలహీనవర్గాల వారికి ప్రాధాన్యం ఇచ్చారు. అత్యధిక మెజార్టీ సీట్లను గెల్చుకుని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. చరిత్రాత్మక భూసంస్కరణల బిల్లుకు ఆయన హయాంలోనే శాసనసభ ఆమోదం తెలిపింది. ఆర్థిక అసమానతలు తొలగించడానికి, ఉత్పత్తి పెరుగుదలకు ఉద్దేశించిన ఓ సామాజిక సంస్కరణగా దానిని ఆయన అభివర్ణించారు. ఈ చర్య గిట్టని సొంత పార్టీకి చెందిన ప్రగతిశీల వ్యతిరేక ముఠా ఆయన్ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసే స్థితికి తీసుకొచ్చింది.
పీవీ జాతీయ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించారు. ఇందిరాగాంధీ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. ఆ పదవిలో జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ విధానాన్ని, దౌత్యనీతిని, దశదిశలా ప్రచారం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పీవీ చేసిన ఉపన్యాసం పాత రోజులనాటి కృష్ణమీనన్ ఉపన్యాసాన్ని మరిపించింది. కొంతకాలం హెూం శాఖను నిర్వహించారు. 1983 అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో స్పానిష్ భాషలో మాట్లాడి క్యూబా అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రోను అబ్బురపరచారు.పంజాబ్ తీవ్రవాదాన్ని విజయవంతంగా అణచివేయడం, ప్రముఖులను కశ్మీరు తీవ్రవాదులు అపహరించినపుడు వారి డిమాండ్లకు లొంగకుండా ఆ ప్రముఖులను విడిపించిన ఘనత కూడా పీవీదే. రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలో రక్షణశాఖ మంత్రిగా, మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేశారు. నూతన విద్యావిధానాన్ని రూపొందించారు. ఆయన హయాంలోనే జాతీయ శిక్షణ విధానాన్ని కూడా రూపొందించారు. అయిదారు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో, శతాబ్దాల అనుభవాన్ని సంపాదించి పలువురికి పంచిపెట్టిన మేధావి. కాకలు తీరిన కాంగ్రెస్ యోధుడు, ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా చిరునవ్వు వీడని ధీశాలి. ఆలోచనల్లో, అమల్లో విజ్ఞాన సర్వస్వం.



## హాస్పిటల్ ఆర్తో స్పిన్ సెంటర్ ను మాజీ ఎంపీ బుట్టా రేణుక రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేశారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఆదోని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ రఘు, ఆర్తో స్పిన్ సెంటర్ ను మాజీ ఎంపీ, ఎమ్మిగనూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు,రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు శ్రీ వై రుద్ర గౌడ్ గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక గారు మాట్లాడుతూ %-% "ప్రాంతీయంగా ఇలాంటి ఆధునిక ఆసుపత్రుల స్థాపన ఎంతో అవసరం. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఈ కేంద్రం కీలకపాత్ర పోషించాలి. ఇది ప్రజల నమ్మకాన్ని పొందుతూ విజయవంతంగా కొనసాగాలి" అని తెలిపారు. ఈ ఆసుపత్రి ఎమ్మిగనూరు మున్సిపల్ ఛైర్మన్ డా. రఘు యాజమాన్యంలో ఆధునిక సదుపాయాలతో, నిపుణులైన వైద్య బృందంతో ఆర్థోపెడిక్, స్పైన్ సంబంధిత రోగాలకు అత్యాధునిక చికిత్సలు అందించేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డా. రఘు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహమ్మద్ గారు,రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పి రాజారత్నం గారు, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరూపాక్షి రెడ్డి గారు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె.రాజశేఖర్ గారు,జిల్లా అధికార ప్రతినిధి సునీల్ కుమార్ గారు,నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ గారు,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారు,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు గారు,పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి గారు,పట్టణ కార్యదర్శి గురువయ్య మహబూబ్ భాష గారు,జెరుబండి రఘువీరా గారు,పాల శ్రీనివాస్ రెడ్డి గారు,వెంకటాపురం బజారి గారు,రుద్రాక్షాల బజారి గారు,మహబూబ్ బేగ్ గారు,గిరి,ప్రభాకర్,సోషల్ మీడియా సభ్యులు షరీఫ్ గారు,అసిఫ్ గారు,కదిరికోట రాజ్ కుమార్ గారు,జశ్వంత్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ గా అప్పా వేణు

**శుభాకాంక్షలు తెలియజేసిన నీలా ప్రసాద్.**



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

ఉప్పర్లపల్లె సొసైటీ నూతన చైర్మన్ గా నియమితులైన ఉప్పర్లపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబ్బా వేణు కు ఉప్పర్లపల్లి గ్రామ టిడిపి నాయకులు నీలా ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుగా కొనసాగుతున్న అప్పా వేణును ఉప్పర్ల పల్లె సొసైటీ చైర్మన్ గా నియమించడం చాలా సంతోషకరమని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,పత్తికొండ ఎంఎల్ఏ శ్యాం బాబు కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసే నాయకులను మరియు కార్యకర్తలను గుర్తించి వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి ఆదేశానుసారం

**భారత మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



వనపర్తి పట్టణంలోని నేడు భారతదేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా శనివారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఉమ్మడి గోపాల్పేట్ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ బి పి.వి. నరసింహారావు 1921 జూన్ 28న కరీంనగర్‌లో జన్మించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీలోను, బోంబే యూనివర్శిటీలోను, నాగ్‌పూర్ యూనివర్శిటీలోను చదువుకున్నారు.లిపీవీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలు దివాలా స్థాయికి చేరుకుని ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దిగజారింది. ఆ సమయంలో పీవీ తన శక్తి యుక్తులు, రాజకీయ చతురతతో సరళీకృత ఆర్థిక విధానం ప్రవేశపెట్టి ఆర్థిక వ్యవస్థను గాడిన పడేసి పునరుజ్జీవం కల్పించారు. దీంతో పీవీకి ఆర్థిక సంస్కరణల పితామహుడుగా పేరు వచ్చింది.పంజాబ్ తీవ్రవాదాన్ని అణచివేసిన ఘనత పివికే దక్కుతుందిదేశంలో అనుపరీక్షలు మొదలుపెట్టింది పీవీ సర్కారేపీవీ పై గౌరవంతో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఏకంగా కేంద్ర మానవ వనరుల శాఖను ఆయన కోసమే ఏర్పాటు చేశారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పీవీ ప్రజల కోసం వినియోగించారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ పరశురాం నక్క రాములు యాదయ్య ఎల్ఐసి కృష్ణ జీజే శ్రీనివాసులు చుక్క రాజు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆర్టిఏ మెంబర్ మహమ్మద్ జాంగిర్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి మండల నాయకులు రఘుపతిరావు మైనార్టీ నాయకులు మహమ్మద్ వసీం అస్లం ఇర్ఫాన్ మహమ్మద్ పాషా షేక్ బషీర్ జమీల్ ఎండి ఆరిఫ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ గౌడ్ కార్తీక్ నారాయణ వాకిటి నారాయణ నందిమల్ల కిషోర్ గోపి సాగర్ భాస్కర్ నరేష్ సాగర్ క్యాంప్ ఆఫీస్ సిబ్బంది ప్రసాద్ అంబటి రమేష్ ఖాదర్ నరేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



రామగుండం-1 ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.. సింగరేణి సంస్థలో అమలవుతోన్న రూ.1.2 కోట్ల ఉచిత ప్రమాద బీమా పథకం కింద వారి భార్య శ్రీమతి లతకు రూ.1.2 కోట్ల బీమా చెక్కు ను మహాత్మా జ్యోతిరావ్ పూలే ప్రజా భవన్ లో అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు .త్వరలో కారుణ్య నియామకం కూడా అందిస్తామని భరోసా కల్పించి ధైర్యం చెప్పారుఈ పథకం దేశంలోని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు ఆదర్శప్రాయం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.

## సహకార సంఘాల అధ్యక్షులను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మారెళ్ళ సొసైటీ చైర్మన్ గా ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి.
ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ గా అప్పా వేణుగోపాల్ రాయల్.

కర్నూలు జిల్లాకు సంబంధించి సహకార సంఘం అధ్యక్షులను రాష్ట్ర ప్రభుత్వం శనివారం రోజున విడుదల చేసింది.తుగ్గలి మండల పరిధిలోని గల మారెళ్ళ సొసైటీ అధ్యక్షులుగా ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మారెళ్ళ సొసైటీ మెంబర్లు గా బొందిమడుగుల మోహన్,రాంపల్లి శ్రీనివాసులు లు ఎంపికయ్యారు. అదేవిధంగా ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్గా ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన అప్ప వేణుగోపాల్ రాయల్, సొసైటీ మెంబర్లుగా దిగువ చింతల కొండకు చెందిన చిన్న పెద్దయ్య,రాంపురం గ్రామానికి చెందిన భీమ లింగప్పలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్లు మరియు మెంబర్లు మాట్లాడుతూ సహకార సంఘం సభ్యులుగా తమను ఎంపిక చేసినందుకు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబుకు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.సహకార సంఘం సభ్యులుగా తమ విధులను సక్రమంగా నిర్వర్తించి,రైతులు మరియు ప్రభుత్వ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని వారు తెలియజేశారు. సహకార సంఘం సభ్యులుగా ఎంపికైన సభ్యులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం















## బంధువులు, ప్రజలు, అధికారులచే మన్ననలు పొందిన

# శ్రీయపు రెడ్డి శివ నారాయణ రెడ్డి

**అటు కళలు ,ఇటు ఉద్యోగం ,మధ్యలో వ్యవసాయం**

**పలువురు మంత్రులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ లతో అవార్డులు, రివార్డులు అందుకున్న ఘనత.**

**కళా రంగంపై ఆసక్తి పలు పాత్రలు పోషించిన అనుభవం**

**పలువురికి ఆదర్శంగా సేవాభావంతో,పలు కార్యక్రమాలతో ముందడుగు**

**కుటుంబ పెద్దగా నిర్వర్తించి తన శ్రీమతిని మెప్పిస్తూ ముగ్గురు చెల్లెల్లు ,నలుగురు కూతుళ్లను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కింది .**

**నేడు శివనారాయణరెడ్డి పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో ప్రత్యేక కథనం**







**కడప( బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి**

రైతు కుటుంబీకులై వ్యవసాయ రంగం లో రాణించుచూ ఉన్న కడప జిల్లా చాపాడు మండలం పెద్ద చియ్యపాడు గ్రామంలో ఉన్న శ్రీయపురెడ్డి తిమ్మయ్య గారి వంశమున ఉన్న శ్రీయపురెడ్డి సాలవీరమ్మ, శ్రీయపురెడ్డి శంకర్ రెడ్డి గారికి కుమారుడు,ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఎస్.ఆర్ శివన్నారాయణ రెడ్డి. వీరు 1963 వ సంవత్సరంలో పోరుమాళ్ళ ఓఎల్ఎఫ్ హాస్పిటల్ యందు జన్మించుట జరిగినది. వీరి నాన్నగారు వ్యవసాయ రంగంలో రాణించుచూ , శివ నారాయణ రెడ్డి ని పెద్ద చియ్యపాడు ఎలిమెంటరీ స్కూల్లో చేర్పించడం జరిగినది. ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఎలిమెంటరీ స్కూల్లో, తదుపరి ఆరో తరగతి నుండి 10వ తరగతి క్వార్టర్లీ పరీక్షలవరకు, చియ్యపాడు హైస్కూల్ తర్వాత శ్రీయపురెడ్డి రామచంద్రారెడ్డి గారి చొరవతో బ్రహ్మంగారిమఠం జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి వెళ్లడం జరిగింది. అక్కడ టెన్త్ క్లాస్ విద్యాభ్యాసం ముగించుకొని దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేట యందు ఇంటర్ కంప్లీట్ చేయడమైనది. తల్లిదండ్రులు ఉన్నత విద్యకు వెళ్ళమని చెప్పినా, వెళ్లకుండా, నాన్న గారికి వ్యవసాయ రంగంలో చేదోడు వాదోడుగా నిలిచాడు.అప్పుడు రవాణా శాఖలో ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్ రాష్ట్ర మొత్తం జిల్లాల వారీగా పోస్టింగ్స్ చూడడం జరిగినది. ఈ విషయాన్ని మా కుటుంబ పెద్దలు, శ్రేయోభిలాషులు అయిన వారి చిన్నాన్న లు శ్రీయపుపురెడ్డి రామచంద్రారెడ్డి, భూమిరెడ్డి జయరామిరెడ్డి మరియు ఆర్టీఓ గా పనిచేస్తున్న వారి మామ గారు బొమ్ము జయరామిరెడ్డిగారల సహాయ సహకారాలతో, అప్పటి ఆర్టీవో మన్నే ఆడెమ్స్ గారి ఉత్తర్వు మేరకు 22 6 1992 న శ్రీయపు రెడ్డి శివ నారాయణ రెడ్డి ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ గా తొలుత ప్రొద్దుటూరు యూనిట్ ఆఫీస్ లో విధులలో చేరడం జరిగినది.నాటి నుండి ఈనాటి వరకుఅంకిత భావముతో, ప్రజలు మరియు అధికారులు అందరి మన్ననలు పొందుతూ, ఈ రోజు ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ గా, పదవీవిరమణ చేయపోతున్నాడు. తన సర్వీస్ లో సాధించిన అవార్డులు, ప్రశంసలు 2005 సంవత్సరములో కడప ఉత్సవాల కమిటీలో అప్పటి జిల్లా కలెక్టర్ గారు శ్రీ జయేష్ రంజన్, డిటిసిగారైన శ్రీ కేఆర్ శ్రీనరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రత్యక్ష పత్రం స్వీకరించడం జరిగినది. అలాగే ఆగస్టు 15 2010న అప్పటి మినిస్టర్ గౌరవనీయులు శ్రీ అహ్మదుల్లా, గారి చేతుల మీదుగా అప్పటి ఎస్పీ గారు కలెక్టర్ గారి పర్యవేక్షణలో ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగినది. తర్వాత 2011వ సంవత్సరం 65వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అప్పటి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ డి ఎల్ రవీంద్ర రెడ్డి,మరియు అప్పటి జిల్లా ఎస్పీ గారు డిటిసి కృష్ణవేణి గారు ఆధ్వర్యంలో విశిష్ట సేవా పురస్కారము తీసుకొనడం జరిగినది.. తరువాత 63వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో 2012 వ సంవత్సరం అప్పటి జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో విశిష్ట సేవ పురస్కారము తీసుకోవడం జరిగింది.67వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భముగా అప్పటి జిల్లా కలెక్టర్ గారు కోన శశిధర్ గారి తో ప్రశంస పత్రం తీసుకోవడం జరిగింది. 2014 సంవత్సరంలో కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు 65వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ కోన శశిధర్ గారి చేతుల మీదుగా విశిష్ట సేవ పత్రము అందుకోవడం జరిగినది. 29వ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భముగా అప్పటి జిల్లా కలెక్టర్ డాక్టర్ టి బాబురావు నాయుడు,జిల్లా ఎస్పీ గారు, మరియు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎం బసిరెడ్డి గారు సత్కరించడం జరిగినది. 2019వ సంవత్సరం 70వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా, కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ సి హరి కిరణ్ గారితో విశిష్ట సేవా పత్రము తీసుకోవడం జరిగినది. 30వ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ హరి కిరణ్ గారి ఆధ్వర్యంలో హెల్మెట్ సాంగ్ ద్వారా వాహనదారులకు మరియు వాహన డ్రైవర్స్ కు స్కూలు పిల్లలకు రహదారిపై వాహనం నడుపుతున్నప్పుడు మెలకువలు తెలియజేయడమైనది. తర్వాత 2020 సంవత్సరంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శకటము పర్యవేక్షణలో వాహన మిత్ర మీద అవగాహన కల్పించడం జరిగినది. మరియు మొట్టమొదటిసారిగా రవాణా శాఖలో శకటము ప్రారంభించడం జరిగినది %వా.=% శివన్నారాయణ రెడ్డి ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ యమధర్మరాజు పాత్రను పోషించి, అవగాహన కల్పించడం జరిగినది. ఆ రోజున రవాణా శాఖకు అప్పటి డిప్యూటీ సీఎం గారు అయినటువంటి గౌరవనీయులు శ్రీ అంజద్ భాషా గారు,మూడో బహుమతి రవాణా శాఖ సకటమునకు అందజేయడం జరిగినది.మరొక ప్రదర్శన లో మన జిల్లా ఇన్చార్జి మినిస్టర్ శ్రీ ఆదిమూలపు సురేష్ గారు ప్రశంసా పత్రము మెమెంటో అందించడం జరిగింది.అదేవిధంగా రవాణా శాఖలో సేవలను గుర్తించి అంతర్జాతీయ మనం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విశ్వంభరా జాతీయ ఉత్తమ సేవా పురస్కారం 2020 సంవత్సరంలో నెల్లూరు నందు ప్రశంసా పత్రము తో సత్కరించడం జరిగినది. తర్వాత శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు 2021 వ సంవత్సరమున మనం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు యందు, మెమంటో, ప్రశంస పత్రముతో సత్కరించడం జరిగినది. అలాగే వారి ఆధ్వర్యంలో ఉగాది అండ్ శ్రీరామనవమి సంబరాలు మనం ఎక్సెలెంట్ అవార్డ్స్ 2021న తిరుపతిలో ప్రశంసా పత్రము మెమెంటో తో సత్కరించడమైనది. తర్వాత నేషనల్ మహాత్మా గాంధీ శాంతి సేవా రత్నఅవార్డు 2021 వ సంవత్సరములో తెలంగాణ హైదరాబాదులో మనం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మమెంటో ప్రశంసా పత్రము అందజేయడం జరిగింది. అలాగే మహమ్మారి కరోనా సమయంలో

2020 వ సంవత్సరంలో వాహనదారులైనటువంటి రథచోదకులకు హాస్పిటల్లో చేర్పించుట డిశ్చార్జ్ చేసి స్వగ్రామములకు తరలించుచున్న సమయంలో వారికి 100 కరోనా

కిట్లు, వీరు సహృదయంతో అందజేయడం జరిగినది. 35వ రహదారి భద్రత మాస ఉత్సవాల సందర్భంగా 2024 సంవత్సరములో

అప్పటికలెక్టర్ శ్రీ వి విజయరామరాజు , డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీ ఈ మీరా ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ప్రశంసా పత్రము అందజేయడం జరిగినది మరియు అదే రోజున ఉపరాహార కమిషనర్ గారు, ఆర్టీవో శ్రీ మురళి గారు ఆధ్వర్యంలో మోటారు వాహనముల తనిఖీ అధికారి గారు,అదనపు మోటార్ వాహనముల తనిఖీ

అధికారి గారు మరియు పరిపాలన అధికారి గారు ఆఫీసు సిబ్బందితో మొమెంటుతో సత్కరించడం జరిగినది. 2023 వ సంవత్సరంలో పదోన్నతి పై ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్గా, చిత్తూరు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆఫీస్ యందు విధులలో జాయిన్ కావడం జరిగినది. తర్వాత ఈ సంవత్సరంలో బదిలీపై సొంత జిల్లా అయినటువంటి వైయస్సార్ కడప జిల్లాకు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ గారి ఆఫీస్ యందు విధులను నిర్వహిస్తూ, ఈరోజు పదవీవిరమణ చేస్తున్నారు.

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

### కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు.

బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు. చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా..
కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.
మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.
ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల
ఆయకట్టుకు సాగు
నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా



హైదరాబాద్: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

**ఇంధనం నిలిపవేసేందకు సర్కార్ సన్నాహాలు**



న్యూఢిల్లీ: జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్
ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆ÷ఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్
కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

## జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

**విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు**

గుంటూరు: పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. ÷ళిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

**క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం**



హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి
బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## టెన్త్ అడ్వాన్స్‌డు సప్లింమెంటరీ ఫలితాలు విడుదల



హైదరాబాద్: తెలంగాణలో సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి అడ్వాన్డ్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఉత్తీర్ణతా శాతము 73.35గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు మొత్తం 42,834 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 38,741 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 28,415 మంది విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 71.05, బాలికల ఉత్తీర్ణతా శాతము 77.08గా ఉంది.
బాలికలు, బాలుర కంటే 6.03 ? అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జనగామ జిల్లా అన్ని జిల్లాల కంటే 100 శాతము ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సంగారెడ్డి జిల్లా అన్ని జిల్లాల కంటే అతి తక్కువ ఉత్తీర్ణత శాతము అనగా 55.90 సాధించి చివరి స్థానములో ఉంది. ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

# నేను యోగా గురు అయితే..బాబు రాజకీయ గురు

### అభివృద్ధిలో ఆయో విజనరీ నేత

### సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం

### ఎపిలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా

### బాబా రాందేవ్ వెల్లడి



విజయవాడ: సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని బాబా రామ్‌దేవ్ అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానికి, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హోటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో పతంజలి సంస్థ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విజనరీ నేతగా అభివర్ణించిన ఆయన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధికి ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ నేత కాదు.. ఒక విజనరీ. ఆయనకు అభివృద్ధిపై స్పష్టమైన దృక్కోణం ఉంది. గతంలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనిపించిన అభివృద్ధికి ఆయనే కారణం. ఆయన దృక్పథం వల్లే ఈ రెండు రాష్ట్రాలు ముందడుగు వేశాయి అంటూ బాబా రాందేవ్ ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో పతంజలి సంస్థ పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ.. మేము ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుతున్నాం. ఇది మా లాభాల కోసం కాదు, భారతదేశ అభివృద్ధి కోసం. అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్నదే. త్వరలో హార్స్లీ హిల్స్ లో ఐకానిక్ వెల్నెస్ సెంటర్ స్థాపిస్తామని.. ఆ కేంద్రం ద్వారా ఆ ప్రాంతం జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటముపై గుర్తింపు పొందేలా చూస్తాం అని అన్నారు.
ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించిన బాబా రాందేవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం భారత పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసడర్‌గా మారే రోజు దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం రంగంలో కొనసాగుతున్న ఉత్సవాలను కూడా ఆయన ప్రశంసించారు. గతంలో తంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హోప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హర్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధ్రప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హర్సిలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన

**లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం**



కోల్‌కతా: మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా
కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.
సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## కన్యాకుమారిలో కుండపోత వర్షం

చెన్నై: తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిట్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.



## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

న్యూఢిల్లీ: ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## చెరువులోకి దిగి ముగ్గురు యువకుల గల్లంతు

ఏలూరు: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండల పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చేపలు పట్టేందుకు చెరువులోకి దిగి గల్లంతైన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న రవ్వారిగూడెం గ్రామానికి చెందిన యువకులు మడి దేవేంద్ర కుమార్ (18), తెల్లం సీతారామరాజు (30), తెల్లం కిశోర్ (21) శుక్రవారం మధ్యాహ్నం దండిపూడి సమీపంలో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు దిగారు. లోతు ఎక్కువ ఉండడంతో ప్రమాదవశాత్తు ముగ్గురు గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సాయంతో మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో సీతారామరాజు, కిశోర్ సొంత అన్నదమ్ములు కావడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మోహిత్ రెడ్డికి దక్కని ఊరట

అమరావతి: ఏపీ మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. మద్యం కేసులో ఏ 39గా ఉన్న మోహిత్‌రెడ్డి ఎఫ్ఐఆర్‌లో తన పేరు తొలగించాలని, అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై దిగువ కోర్టులో విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

న్యూఢిలీ: మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్టాల్ల్రో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరఫు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల పక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్టాల్ల్రో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్టాల్ల్రో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల పక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్టాలైన్ర ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

## లడ్డూ కల్తీపై సిట్ నివేదిక

అమరావతి: తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటివరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం. అయితే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు దర్యాప్తులో బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కాగా, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో నిజానిజాలను తేల్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటైంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో నలుగురు కీలక నిందితులను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. ఒక్క టీటీడీకే కాకుండా.. ఇతర దేవాలయాలకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది.

# దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

**మంత్రి నారాయణ వెల్లడి**



**ఒంగోలు:** టిడ్కో ఇళ్లపై లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణశుభవార్త చెప్పారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**



ములుగు: ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

# విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు



**మరోమారు స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి**

విశాఖపట్నం: కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# విమాన ప్రమాద బాధితులకు సాయం



**ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా**

న్యూఢిల్లీ: ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర



హైదరాబాద్: భాగ్యనగరంలో జగన్నాథుడి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఇస్కాన్ మందిరాల నుంచి వేర్వేరుగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ నుంచి బయల్దేరిన రథయాత్ర మోండామార్కెట్ నుంచి వెళు ్తండగా.. మహిళలు అందమైన రంగవల్లులు వేసి జగన్నాథుడికి స్వాగతం పలికారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో లేవనెత్తుతా

**కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా**




హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.

# శాంతిభద్రలతోనే అభివృద్ధి సాధ్యం

గుంటూరు: శాంతిభద్రతలు సరిగా ఉన్నచోటే అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరులోని ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు ఏఐ హ్యాకథాన్‌ను సీఎం ప్రారంభించారు. ఐటీ కంపెనీలు, ఏఐ నిపుణులతో ముఖాముఖి అనంతరం ఆయన ప్రసంగించారు. ఇఐటీ వల్లే దేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. దేశంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం. తాను ఉన్నంత వరకూ నేరస్థులకు చోటు లేదన్నారు. నేరాలను కఠినంగా అణచివేస్తానని అన్నారు. సాంకేతికతతో పాటు సంఘ విద్రోహశక్తులపై దృష్టి పెట్టామని అన్నారు. క్వాంటం వ్యాలీ కింద ఏఐకి ప్రాధాన్యం ఇచ్చాం. ఏఐ ద్వారా ప్రపంచ వ్యాప్తగా తెలుగువారి సత్తా చాటాలి. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటి నుంచే ధ్రువపత్రాలు పొందొచ్చు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేస్తే ప్రపంచాన్ని జయించే పరిస్థితి వస్తుంది. దేశంలో మొట్టమొదటి సారిగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ అవధూత నారాయణరెడ్డి యోగేంద్ర స్వాముల వారి అనుగ్రహంతో




# పదవీ విరమణ శుభాకాంక్షలు

వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి
ఉన్నత ఉద్యోగుల మరియు సహ ఉద్యోగుల మన్ననలు పొంది
మంచికి మారుపేరుగా నిలిచి మా జీవిత గమ్యాలకు మార్గదర్శిగా
నిలిచి నేడు పదవీ విరమణ చేయుచున్న మా ఆరాధ్యులు మా అన్నయ్య గారు,
మా నాన్న గారు

కీ॥శే॥ శ్రీ బొమ్ము పెద్ద వీరా రెడ్డి గారు
ధర్మపత్ని పెద్ద వెంకటమ్మ గారు
కీ॥శే॥ శ్రీ బొమ్ము రామారెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే
ధర్మపత్ని సుబ్బమ్మ గారు
కీ॥శే॥ శ్రీ బొమ్ము పాలిరెడ్డి గారు
ధర్మపత్ని సుబ్బ లక్ష్మమ్మ గార్ల
ఆశీస్సులతో...

## గౌ॥ శ్రీయపు రెడ్డి శివ నారాయణ రెడ్డి గారికి

## ట్రాన్స్‌పోర్ట్ హెడ్ కానిస్టేబుల్,
## ఉప రవాణా కమీషనర్ కార్యాలయం,
## వై.యస్.ఆర్. కడప జిల్లా.



మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మీ శేష జీవితం ఆయురారోగ్య,
సుఖ సంతోషాలతో సాగిపోవాలని
ఆకాంక్షిస్తూ... శుభాకాంక్షలతో ...

**ఆహ్వానించువారు**
**చెల్లెల్లు, బావమర్దులు,**
**కుమార్తెలు, అల్లుల్లు**
**మనవళ్లు, మనవరాళ్లు**
**మరియు**
**కుటుంబ సభ్యులు &**
**బంధుమిత్రులు**







తేది : 30-06-2025 సోమవారము సాయంత్రం 4:30 ని॥లకు
స్థలం : కె స్క్వ్యాయర్ కన్వెన్షన్, భారత్ ఇంజినీరింగ్ కాలేజి దగ్గర, రాయచోటి రోడ్, కడప. విందు : రాత్రి 7:00 గం॥లకు

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,